అనంతపురం/శ్రీ సత్యసాయి







తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

సోమవారం 22 జూన్ 2026 పేజీలు : 04

# ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

-రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

-రామ్‌నగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో వరుసగా 3వ రోజు ప్రజాదర్బార్ నిర్వహణ





సమస్యలను తెలుసుకొంటున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ , అర్జీదారులతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జూన్ 21 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తోందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని రామ్‌నగర్‌లోగల తన క్యాంపు కార్యాలయంలో వరుసగా 3వ రోజు ఆదివారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఉరవకొండ నియోజకవర్గం నుండే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకొని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్యలను వెంటనే పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడానికి అహర్నిషలు శ్రమిస్తున్నారన్నారు.







# రెండేళ్లలో రాయదుర్గానికి రూ.1043 కోట్ల నిధులు తెచ్చాం

## ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**రాయదుర్గం జూన్ 21ప్రభాత వార్త**

రాష్ట్రాన్ని ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నా... ఈ రెండేళ్ల కాలంలో రాయదుర్గం అభివృద్ధికి అత్యధికంగా రూ.1043 కోట్ల నిధులు తేవటం జరిగిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రులు, ఉన్నతాధికారుల వద్దకు తాను పదేపదే వెళ్లి ఈ ప్రాంత ప్రజల కష్టాలు, సమస్యలను విన్నవించడంతోనే ఇంత భారీ ఎత్తున నిధులు మంజూరయ్యాయని తెలియజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా రాయదుర్గంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి వేగం పుంజుకుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగనంత అభివృద్ధి, సంక్షేమం మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున అమలవుతోందన్నారు. సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించడంతో పాటు కొత్త ప్రాజెక్టులకు కూడా నిధులు తీసుకువచ్చామని ఎమ్మెల్యే వెల్లడించారు. గత టిడిపి ప్రభుత్వంలో రూ.968 కోట్ల వ్యయంతో ప్రారంభించి 30 శాతం వరకు పూర్తయిన జీడిపల్లి భైరవాణితిప్ప ప్రాజెక్టు పనులను వైకాపా ప్రభుత్వం ఐదేళ్లు నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి పాలనలో వీటిని పునః ప్రారంభించి పనుల్లో వేగం పెంచామన్నారు. 2028 జూన్ నాటికి పనులను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు. ఈ రెండేళ్లలో సాగునీరు, తాగునీటి పథకాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.390 కోట్ల వ్యయంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించే పథకాన్ని మూడు నెలల్లో ప్రారంభించబోతున్నట్లు వివరించారు. అలాగే అమృత్ 2 పథకం కింద రాయదుర్గం పట్టణంలో రూ.78 కోట్ల వ్యయంతో ప్రతి ఇంటికి రక్షిత తాగునీటిని ఇవ్వడంతో పాటు అదనంగా 6200 కుళాయి కనెక్షన్లు ఇచ్చే పనులను జూన్ 24న ప్రారంభించబోతున్నామన్నారు. నియోజకవర్గంలో రాబోయే 20 సంవత్సరాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ రెండింటిని రూపొందించామన్నారు. సాగునీటి అవసరాల కోసం రూపొందించిన మాల్యం బ్రాంచ్ కెనాల్ పనులకు రూ.112 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. అలాగే ఆవులదట్ల బ్రాంచ్ కెనాల్ పనులకు కూడా త్వరలో నిధులు మంజూరు చేయించుకుంటామన్నారు. తద్వారా నియోజకవర్గం లో అదనంగా 27వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. జీడిపల్లిబిటిపి పథకం ద్వారా మరో 10 నుండి 12 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజల రవాణా సౌకర్యార్థం రాయదుర్గం అనంతపురం ప్రధాన జాతీయ రహదారిపై రూ.46 కోట్ల వ్యయంతో అర్ధాంతరంగా ఆగిన రైల్వే వంతెనను పూర్తి చేయించబోతున్నామన్నారు. చేయించామన్నారు. అలాగే కనేకల్ నుండి మాల్యం, కలేకుర్తి ప్రాంతాలకు రూ.64 కోట్ల వ్యయంతో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా నిధులు మంజూరు చేయించామన్నారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ.150కోట్లు వివిధ రహదారుల అభివృద్ధి, మరమ్మతు పనులకు మంజూరు చేయించగా, అందులో గుండ్లపల్లిబళ్లారి, రాయదుర్గంబళ్లారి రహదారి పనులకు రూ.12 కోట్లు కేటాయించామన్నారు. గ్రామీణ విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి రూ.84 కోట్లతో అవసరమైన పనులు చేయిసు _న్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణకు రూ.8 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం వసతి గృహాల మరమ్మతు పనులకు రూ.17 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ ద్వారా ప్రభుత్వ బడుల్లో అదనపు గదుల నిర్మాణం, మరమ్మతు పనులకు మరో రూ.13 కోట్లు మంజూరయ్యాయని ఆయన వివరించారు. ముఖ్యంగా గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణం పనులను ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపివేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భవన నిర్మాణాలకు రూ.12 కోట్లు మంజూరు చేయించామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల లబ్ధిదారులకు వివిధ రూపాలలో రూ.30 కోట్లు మంజూరు చేశామన్నారు. వైకాపా ప్రభుత్వం ఆపివేసిన డ్రిప్ సబ్సిడీని తిరిగి ప్రారంభించి రూ.40 కోట్ల విలువైన డ్రిప్ పరికరాలను రైతులకు పంపిణీ చేసినట్లు వివరించారు. ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు సోలార్ విద్యుత్తు పరికరాల ఏర్పాటు కోసం రూ.27 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. రైతులకు విత్తు నుండి విక్రయం వరకు అన్ని దశలోనూ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. బహిరంగ మార్కెట్లో పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించని సందర్భం లో ప్రభుత్వమే కనీస మద్దతు ధరపై ధాన్యం, జొన్న, కంది మొదలగు పంట ఉత్పత్తులను కొనుగోలుచేసి రూ. 60కోట్లు రైతు ఖాతాల్లో జమా చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే సంక్షేమానికి సమ ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛన్ రూ.మూడు వేల నుండి రూ.4వేలకు పెంచడం జరిగిందన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలు, బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో రూ.16.65 కోట్ల విలువైన ఉచిత రవాణా సౌకర్యం కల్పించామన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్ల చొప్పున మంజూరు చేశామన్నారు. తల్లికి వందనం ద్వారా చదువుకుంటున్న పిల్లలకు రూ.18 కోట్లు ఆర్థిక చేయూత ఇవ్వడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద ఇప్పటి వరకు సుమారు రూ.120 కోట్లు పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాయదుర్గం నియోజకవర్గానికి ఇన్ని నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే కాలవ స్పష్టం చేశారు. నేరస్థులను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించబోనన్నారు. రాజకీయ కక్షలు, కార్పన్యాలకు రాయదుర్గం నియోజకవర్గంలో తావు లేదన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎవరి పనులు వారు స్వేచ్ఛగా చేసుకునేలా అందరికీ అవకాశం కల్పించామన్నారు. ఆ దేవుడు తనకిచ్చిన శక్తి మేరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు.







# దైనందిక జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



వివిధ యోగా ఆసనాలు వేస్తున్న జిల్లా కలెక్టర్, జెసి, ఎస్పీ, ఏ ఎస్ పి, జిల్లా ఉన్నతాధికారుల దృశ్యాలు



యోగా దినోత్సవం వేదికపై మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌సాయి








విద్య గిరి ఆర్చ్ నమూనా ఫోటో ఫ్రేమ్ వద్ద జిల్లా కలెక్టర్, జెసి, ఎస్పీ, ఏ ఎస్ పి లుసాయి

**శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని, దీని ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ,ఎస్పీ సతీష్ కుమార్ విద్యాగిరి వేదికపై జరిగిన యోగా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా అధికారులు, విద్యార్థి లోకం, యోగా సాధకులతో కలిసి ఆయన ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా చేయడానికి పెద్దగా స్థలం లేదా ఖరీదైన పరికరాలు అవసరం లేదని, కేవలం ఒక మ్యాట్ (చాప) ఉంటే ఇళ్లలోనే సులభంగా సాధన చేయవచ్చని తెలిపారు. శరీరాన్ని శ్రమింపజేస్తూ, [illegible] అంతర్ముఖం వైపు మళ్లించి ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా ఎంతో దోహదపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా 76 సంవత్సరాల వయసులోనూ ఎంతో చురుగ్గా, యువకులకు స్ఫూర్తినిచ్చేలా యోగాసనాలు వేసిన నారాయణ రెడ్డినీ, రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగానిర్వహించినందుకు జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్తో పాటు ఇతర అధికారులకు, విద్యార్థులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అదనపు ఎస్పి అంకిత, డిఆర్ఓ కొండయ్య, డీఈవో కృష్ణప్ప, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి నరసయ్య, తెదేపా నాయకులు సామకోటి ఆదినారాయణ, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



**యోగ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**అనంతపురం క్రైమ్ జూన్ 21, ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం ఉదయం యోగాంధ్ర 2026 కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇన్చార్జ్ ఆర్డీఓ రామ్మోహన్, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, యోగాంధ్ర జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ లాల్య నాయక్, డిపిఓ నాగరాజునాయుడు, డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు, డ్వామా పిడి సలీమ్ భాష, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిఆర్డీఏ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఎండోమెంట్ ఏసి మల్లికార్జున ప్రసాద్, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఆయా శాఖల జిల్లా అధికారులు, అనధికారులు, పెద్దఎత్తున ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ యోగా చేయాలి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్





యోగా కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే , యోగ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్ జూన్ 21 ప్రభాతవార్త**

అనంతపురంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన యోగాంధ్ర 2026 కార్యక్రమంలో పాల్గొని యోగా చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, తాడిపత్రి మార్కెట్ యార్డు ఛైర్మన్ భూమా నాగరాగిని, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా సుమారుగా 4,000 లొకేషన్ లలో 5 లక్షల మంది వరకు పాల్గొంటున్నారన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో తనతో పాటు అర్బన్ ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారన్నారు. గత నెల రోజుల నుంచి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగాంధ్రపై పలు కాంపిటీషన్లను చేయడం జరిగిందని, అందులో గెలుపొందిన సుమారు 50 మందికి మెమెంటోలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారతదేశంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ , మన రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఆర్డీఓ రామ్మోహన్, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, యోగాంధ్ర జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ లాల్య నాయక్, ఆయుష్ వైద్యాధికారి డా.తిరుపతి నాయుడు, డిపిఓ నాగరాజునాయుడు, డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు, డ్వామా పిడి సలీమ్ భాష, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిఆర్డీఏ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఎండోమెంట్ ఏసి మల్లికార్జున ప్రసాద్, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి అర్చన, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, అనధికారులు, పెద్దఎత్తున ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

02ATP27.qxd:02ATP27.qxd 22/06/26 10:25 PM Page 1



# యోగాంధ్రకు విశేష స్పందన



ఆసనాలు వేస్తున్న కమిషనర్, పిఎ వీరయ్య

**హిందూపురం టౌన్ జూన్ 21 ప్రభాతవార్త**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని దండు రోడ్డులో ఏకశిల హనుమాన్ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో పెద్ద ఎత్తున నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి ప్రజలు




సామూహిక యోగా సనాలు

విశేషసంఖ్యలో హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఎలు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ, పట్టణ అధ్యక్షులు వెంకటేష్ మొదలగువారు హాజరయ్యారు. ఆసనాల అనంతరం సాంస్క ృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కూడా యోగాసనాలతో నృత్యాలు చేశారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కంబదూరు, జూన్ 21, ప్రభాతవార్త**



యోగ ఆసనాలు చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కంబదూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్యనారాయణ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో యోగా దినోత్సవం నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొని యోగా ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించుకున్నారు. యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పాటునందించిన యోగ ట్రైనర్ ను పలువురు అభినందించారు.

# యోగా చేస్తే రోగం దూరం ఆరోగ్యం మన సొంతం



యోగాసనంలో పాల్గొన్న అధికారులు విద్యార్థులు

**శెట్టూరు, జూన్ 21 ప్రభాతవార్త**

యోగా చేస్తే రోగం దూరం – ఆరోగ్యం మన సొంతం" అనే సందేశంతో మండలంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో ఉదయం 7 గంటలకు యోగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో ఆరోగ్య చైతన్యం కల్పించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నేటి వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడి, అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో యోగా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుందని తెలిపారు. ప్రతిరోజూ కొద్దిసేపు యోగా చేస్తే అనేక రోగాలను దూరం పెట్టి ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ టి. జీలాని బాషా, డిప్యూటీ ఎంపీడీఓ సరిత, వైద్యాధికారి నిఖిత, ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్, కేజీబీవీ ప్రిన్సిపాల్ లలితమ్మ, ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# యోగా వలన నాడీ వ్యవస్థ యాక్టివేట్ అవుతుంది - ఎంపీడీవో విజయసింహారెడ్డి

**కనేకల్ జూన్ 21 ప్రభాతవార్త**



యోగ చేస్తున్న ఎంపీడీవో ఈవోడి ఎంఈఓ

ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఎంపీడీవో విజయసింహారెడ్డి అన్నారు. ఇంటర్నేషనల్ యోగ డే పురస్కరించుకొని కనేకల్ మోడల్ స్కూల్ నందు ఎంపీడీవో విజయసింహారెడ్డి మండల విద్యాధికారి భవాని శంకర్ ఈవోఆర్ డి చంద్రమోళి కలిసి యోగ డే కార్యక్రమంలో పాల్గొని యోగ ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము జూన్ 21న యోగా డే ప్రకటించడంతో రాష్ట్రవ్యాప్తంగా యోగ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు అన్నారు. ప్రతి మనిషి మనం తినే ఆహారం మరియు మన మెదడుకు విశ్రాంతి ఉండాలంటే సక్రమంగా పని చేయాలంటే యోగా మరియు మెడిటేషన్ ఎంతో అవసరమన్నారు. మనము శరీర శ్రమ చేయకపోవడం వలన నరాలలో కొవ్వు పేర్కొని పోయి వివిధ రోగాల బారిన పడుతున్నాము కనీసం యోగ చేయడం వలన మన బాడీలోని నరాల వ్యవస్థ యాక్టివేట్ అయి మనం ఎంతో ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యవంతమైన జీవనశైలి

**గుత్తి, జూన్ 21 ప్రభాతవార్త**

యోగ అభ్యాసనం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని పొందవచ్చునని యోగా శిక్షకురాలు భార్గవి తెలిపారు. గత వారం రోజులుగా కళాశాలలో విద్యార్థులకు యోగా పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం, ఏకాగ్రత పెంపొందిస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వీకే పద్మావతి, డైరెక్టర్ వికె వాణి,



గేట్స్ కళాశాలలో విద్యార్థులు యోగా చేస్తున్న దృశ్యం

కళాశాల పిఆర్ఓ నాసిర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో వైసీపీని గెలిపించుకుందాం

## - గుడ్డంపల్లి వేణురెడ్డి




స్థానిక ప్రజలతో వేణురెడ్డి

**హిందూపురం జూన్ 21 ప్రభాతవార్త**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని నిజమైన ప్రజల పాలన తీసుకొద్దామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నేత గుడంపల్లి వేణు రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మన పార్టీ.. మన కార్యకర్త పేరుతో కార్యక్రమాన్ని పట్టణంలోని ధర్మపురం ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటా తిరుగుతూ కూటమి పాలన వైఫల్యాలను ప్రజలకు వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీని గెలిపించుకొని అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో దీపికమ్మ విజయంతో రాష్ట్రంలో సీఎంగా మరోసారి జగన్మోహన్ రెడ్డిని చూడనున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం..

## గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా...




అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న డిఆర్ఎం గుప్తా

**గుంతకల్ రైల్వే జూన్ 21 ప్రభాతవార్త**

గుంతకల్ రైల్వే డివిజనల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026ను ఘనంగా నిర్వహించారు. గుంతకల్లు డివిజన్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గుంతకల్లు రైల్వే క్రీడా మైదానంలోఅంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించించారు. కార్యక్రమంలో ప్రధానమంత్రి సందేశాన్ని వీక్షించడంతో ప్రారంభమై, ప్రశాంతమైన మరియు క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో సామూహిక యోగా మరియు ప్రాణాయామ సాధన నిర్వహించబడింది. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ గుప్తా మాట్లాడుతూ ఆరోగ్యకరమైన వృద్ధాప్యంకోసం యోగా" కు అనుగుణంగా, యోగా అనేది శారీరక చురుకుదనం, భావోద్వేగ స్థైర్యం మరియు మానసిక స్పష్టతను జీవితంలోని అన్ని దశల్లో పెంపొందించే ప్రాచీన భారతీయ సాధన అని పేర్కొన్నారు. లోతైన శ్వాస, సున్నితమైన శరీర కదలికలు మరియు ధ్యానాన్ని రోజువారీ జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని, సమగ్ర ఆరోగ్యం మరియు సమతుల్య జీవనశైలికి దోహదపడుతుందని వివరించారు. శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం మరియు సమగ్ర శ్రేయస్సు కోసం యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాల్సిన అవసరాన్ని మరింత బలపరిచింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డివిజనల్ రైల్వే , అధికారులు, సిబ్బంది మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కష్టకాలంలో సహోద్యోగికి చేయూత



**కణేకల్ జూన్ 21 ప్రభాతవార్త**

కణేకల్ మండలం జక్కలవాడికి గ్రామ వీఆర్వో నారాయణస్వామి రూ.1,00,000/ ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అనంతపురం జిల్లా కణేకల్ మండలంలోని జక్కలవడికి గ్రామ వీఆర్వోనారాయణస్వామి అనారోగ్యంతోబాధపడుతున్న నేపథ్యంలో, ఆయనకు అండగా నిలుస్తూ జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తరఫున రూ.1,00,000/ (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నారాయణస్వామి త్వరగా కోలుకొని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షిస్తూ, జిల్లా గ్రామ రెవెన్యూఅధికారుల సంఘం ఈ సహాయాన్ని అందించింది. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామ రెవెన్యూ అధికారుల కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. సహోద్యోగులు రమేష్, రఘు, పవన్ కుమార్, ఆదినారాయణ , వన్నూరుస్వామి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం చేసిన ఈ సహాయాన్ని అభినందిస్తూనారాయణస్వామి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు మన్మధ రెడ్డి, , కార్యదర్శి లక్ష్మయ్య, ఉపాధ్యకులు పవన్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవం



యోగ ఆసనాలు చేస్తున్న విద్యార్థులు

**కంబదూరు, జూన్ 21, ప్రభాతవార్త**

కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలోని శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాలలో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని గోవర్ధన్ వివరించారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, శారీరక దృఢత్వం పెరుగుతాయని తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని యోగా ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించుకున్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, నిత్యజీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు.

# లేపాక్షి ఆలయ ప్రాంగణంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

## -యోగ సంపూర్ణ ఆరోగ్యానికి మూలం
## -ఆలయ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న పురావస్తు సిఏ రాజయోగేష్

**లేపాక్షి, జూన్ 21 ప్రభాతవార్త**

ప్రపంచ పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధి చెందిన లేపాక్షి వీరభద్రాలయం ప్రాంగణంలో ఆదివారం ఉదయం పురావస్తు శాఖ సిఏ రాజయోగేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది.



యోగాలో పాల్గొన్న లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్

ముందుగా ఎంపిడిఒ వాసుదేవరెడ్డి, ఆయుష్ వైద్యాధికారి సాహితీ, పిహెచ్‌సి వైద్యాధికారి వెంకటచిరంజీవి, ఎంఈఓ నాగరాజులు జ్యోతి ప్రజ్వలన చేసి యోగా అభ్యాసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగ గురువులు నిర్దేశించిన వ్యాయామాలు, యోగాసనాలు, ప్రాణాయామాలు యోగ మాస్టర్ శ్రీనివాసరెడ్డి నిర్వహించారు. జవహర్ నవోదయ, కస్తూరిబా, బీసీ బాలికల హాస్టల్ విద్యార్థులు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగా అభ్యాసనం పూర్తయిన అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు మాట్లాడుతూ యోగాభ్యాసంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ ఓ గంట పాటు యోగ అభ్యాసనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్నపిల్లల నుండి వయోవృద్ధుల వరకు యోగా అభ్యాసనం చేసేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎంపిడిఒ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఉపాధ్యాయులు చొరవ తీసుకొని యోగా అభ్యాసనం చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం జవహర్ నవోదయ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వీరభద్ర అన్నప్రసాద సేవా ట్రస్ట్ సభ్యులు రాంప్రసాద్, రవీంద్రనాథ్, ఆంజనరెడ్డి, తదితరుల ఆధ్వర్యంలో యోగాభ్యాసానికి హాజరైన వారికి అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఈఓ నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా గుత్తి టౌన్‌బ్యాంక్

## -రూ.4.7 కోట్ల లాభం -చైర్మన్ అబ్దుల్‌జిలాన్



టౌన్ బ్యాంక్ చైర్మన్ అబ్దుల్‌జిలాన్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూన్ 21 ప్రభాతవార్త**

గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఖాతాదారులు, సిబ్బంది, పాలకవర్గం సమిష్టి కృషితో లాభాల బాటలో పయనిస్తోందని బ్యాంక్ చైర్మన్ అబ్దుల్‌జిలాన్ పేర్కొన్నారు. 2025-26 సంవత్సరంలో 4 కోట్ల 7 లక్షల రూపాయల మేర నికర ఆదాయం ఆర్జించిందని ఆయన తెలిపారు. స్థానిక వసుధ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బ్యాంకు సర్వజన మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు డిపాజిట్లు 125 కోట్ల నుండి 141 కోట్ల రూపాయలకు చేరిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 101 కోట్ల రూపాయల మేర రుణాలు ఇచ్చామని ఆయన వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 243 కోట్ల రూపాయల మేర బ్యాంకు లావాదేవీలు జరిగాయని ఆయన వివరించారు. బ్యాంకు సభ్యుల సంఖ్య పెరిగిందన్నారు. ప్రజల మన్నన పొందిన బ్యాంక్ విస్తరణ చేపట్టామని ఆయన వివరించారు. ఖాతాదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ సేవలను అందిస్తున్నామని ఆయన వివరించారు. అనంతరం బ్యాంకు షేర్ హోల్డర్లకు గత ఏడాది కంటే అదనంగా ఒక శాతం కలిపి 7 శాతం డివిడెంట్‌ను ఆయన ప్రకటించారు. అనంతరం అభివృద్ధి పట్ల పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో బ్యాంకు సీఈఓ షరీఫ్, వైస్ చైర్మన్ రాము, డైరెక్టర్లు జక్కా వీరన్న, నాగరాజు, వెంకీ, కిట్ట, మాబు, తదితరులు పాల్గొన్నారు.

# టాటా సుమోను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

## -మహిళ మృతి

**లేపాక్షి, జూన్ 21 ప్రభాతవార్త**



దెబ్బతిన్న టాటా సుమో



సుమోను ఢీ కొన్న ప్రైవేట్ బస్సు

లేపాక్షి మండల పరిధిలోని పులమతి గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా పలువురు తీవ్ర గాయాలపాలయ్యారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మానేపల్లి నుండి టాటా సుమో వాహనం వస్తోంది. హిందూపురం నుండి ఓ ప్రైవేట్ బస్సు మానేపల్లి వైపు వెళుతోంది. పులమతి సమీపంలో అతివేగంగా వస్తున్న బస్సు ఎదురుగా వస్తున్న టాటా సుమోను ఢీకొంది. దీంతో సుమో రోడ్డు ప్రక్కకు ఒరిగిపోయింది. ఈ ఘోర ప్రమాదంలో సరోజమ్మ (52) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. పలువురు తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాదం గమనించిన చుట్టుపక్కల వారు 108 వాహనం ద్వారా వారిని చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**గుంతకల్లు, జూన్ 21 ప్రభాతవార్త**



యోగా గురువును సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్‌జెపి హైస్కూల్‌లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు వడ్డే రమేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు యోగా గొప్పతనాన్ని చాటి చెప్పిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం మారిన మానవ జీవనశైలిలో ఆరోగ్యకరమైన, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమన్నారు. మోడీ పిలుపుతో ప్రతి ఒక్కరూ యోగాను అనుసరించి జీవనశైలిని మార్చుకుంటుండడం అభినందనీయమన్నారు. అనంతరం యోగా మాస్టర్ రామ్‌సింగ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షురాలు లక్ష్మీ, మహిళా మోర్చా కార్యదర్శి సరిత, పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాలో ఏడు ఆటిజం కేంద్రాలు..!

## - ఉరవకొండలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం కొనసాగుతున్న నిర్మాణం - ఒక్కొక్క ఆటిజం కేంద్రానికి రూ.40 లక్షలు చొప్పున ఏడబ్ల్యు అండ్ పీ నిధులు - ప్రత్యేక అవసరాల పిల్లలకు స్క్రీనింగ్‌చేసి ఆటిజంతో బాధపడే వారికి చికిత్స



ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆటిజం కేంద్రంను నిర్మిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూన్ 21 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం 7 ఆటిజం కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఏడబ్ల్యూపీ అండ్ బీ నిధులు 2.8 కోట్ల రూపాయల వ్యయంతో (ఒక్కో కేంద్రానికి రూ.40 లక్షలు) జిల్లాలోని ఉరవకొండతోపాటు రాయదుర్గం, రాప్తాడు, బుక్కరాయసముద్రం, గుంతకల్లు, తాడిపత్రి, కళ్యాణదుర్గంలో నిరి ్మస్తున్నారు. ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో (ఇండోర్ స్టేడియంవద్ద) వారం రోజులుగా ఆటిజం కేంద్రం పనులు ప్రారంభమయ్యాయి. ఆటిజం కేంద్రం స్థానిక శివరామిరెడ్డి కాలనీలోగల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఆవరణంలో నిర్మించాల్సి ఉండగా పిల్లల భద్రత, వివిధ కారణాలతో దాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోకి మార్చారు. ఆటిజం కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలకు స్క్రీనింగ్ నిర్వహించి వారిలో ఆటిజంతో బాధపడుతున్న వారిని ఆటిజం కేంద్రంలో చేర్చి చికిత్స అందించనున్నారు. ఇందుకోసం ఒక్కో ఆటిజం కేంద్రానికి ఏడుగురు పర్యవేక్షకులను నియమిస్తున్నట్లు సమాచారం. ఇందులో ముగ్గురు స్పెషలిస్టు డాక్టర్లతోపాటు ఇద్దరు స్పెషల్ ఎడ్యుకేటర్స్, ఇద్దరు ఆయాలను ప్రభుత్వం నియమించనుంది.

# బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయంలో అరుణ హోమం

## -స్వామివారికి విశేష అభిషేకాలు, పూజల నిర్వహణ



బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయంలో అరుణ హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూన్ 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బూదగవి గ్రామంలోగల ప్రసిద్ధ చోళరాజుల కాలంనాటి సూర్యనారాయణస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం జేష్టమాసం సప్తమి ఆదివారం అరుణ హోమం భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. తెల్లవారుజామున సూర్యనారాయణస్వామి వారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా ముస్తాబు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణంలో అర్చకులు, వేద పండితులు హోమ గుండం ఏర్పాటు చేసి అరుణ హోమాన్ని నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమాలను పూర్తి చేశారు. ఆలయ కమిటీ భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచి పెట్టింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ చత్రగుడి చిరంజీవి, సభ్యులు మహేంద్రగౌడ్, చత్రగుడి సుధాకర్, కృష్ణమోహన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన జీవనశైలికి యోగ అత్యుత్తమం

## -గోరంట్ల మాధవరాయుని ఆలయ ప్రాంగణంలో యోగా దినోత్సవ వేడుకలు -రెడ్ క్రాస్ సొసైటీ, సిద్ధ సమాధి యోగ ఆధ్వర్యంలో కార్యక్రమాలు



యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల, జూన్ 21 ప్రభాతవార్త**

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం గోరంట్ల పట్టణంలోని వాసవి మహల్ నుండి శ్రీమాధవరాయస్వామి దేవస్థానంవరకు భారీ అవగాహనర్యాలీనిర్వహించి, అనంతరం మాధవరాయుని సన్నిధిలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీసత్యసాయి జిల్లా శాఖ ప్రతినిధులు ఉత్సాహభరితంగా పాల్గొని యోగా ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం సిద్ధ సమాధి యోగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ అధికారుల సహకారం మరియు పర్యవేక్షణలో యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీసత్యసాయి జిల్లా శాఖ చైర్మన్ జి.ఎం.సురేష్, ప్రిన్సిపాల్, రెడ్‌క్రాస్‌సొసైటీ వైస్‌చైర్మన్ భక్తవత్సలం, ముఖ్యఅతిథిగా గోరంట్ల మండల అభివృద్ధి అధికారి కమలాబాయి హాజరై మాట్లాడుతూ యోగా భారతీయ సంస్కృతికి ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని, ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా అత్యుత్తమ సాధనమని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సురేష్ మాట్లాడుతూ నేడు ఒత్తిడితో కూడిన జీవన విధానంలో యోగా శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈసందర్భంగా రెడ్‌క్రాస్ జిల్లాశాఖ వైస్‌చైర్మన్ పి.భక్తవత్సలం మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని సూచించారు. గోరంట్ల సిద్ధ సమాధి యోగ గురువులు సురేష్ యోగా యొక్క విశిష్టత, ఆరోగ్య ప్రయోజనాలను వివరించి పాల్గొన్న వారికి యోగా సాధన నిర్వహించారు. "ఆరోగ్యవంతమైన వ్యక్తి – ఆరోగ్యవంతమైన సమాజం – ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్" అనే లక్ష్యంతో ప్రతి పౌరుడు యోగా సాధనలో భాగస్వామి కావాలని ఈ కార్యక్రమం ద్వారా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశిష్ట సేవలు అందిస్తున్న యోగా మాస్టార్లను ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. రెడ్ క్రాస్ సభ్యులు, యోగా సాధకులు, యువత, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ ప్రైవేట్ ఉపాధ్యాయులు, పాఠశాలల, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, అన్ని విభాగాల, రంగాల ప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. యోగాతో ఆరోగ్యం – ఆరోగ్యంతో ఆనందం – ఆనందంతో అభివృద్ధి అనే సందేశంతో కార్యక్రమం నిర్వహించారు.

04ATP21.qxd:04ATP21.qxd 22/06/26 11:14 PM Page 1



# అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న అభ్యాసకులు

## యోగాసనాలతో మానసిక ప్రశాంతత - సంపూర్ణ ఆరోగ్యానికి యోగానే మార్గం - ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు - యోగా ఉపాసకులతో కలిసి ఆసనాలు వేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



యోగాసనాలు చేస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు



ప్రజా వేదికలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో

కళ్యాణదుర్గం, జూన్ 21 ప్రభాతవార్త

యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా మనస్సు, శరీరం, ఆత్మల సమన్వయానికి దోహదపడే జీవన విధా నమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొ న్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని ఆదివారం కళ్యాణదుర్గం ప్రజావేదికలో నిర్వహించిన యోగా కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యో గా ఉపాసకు లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతి నిధులు, టీడీపీ నాయకు లతో కలిసి యోగా సనాలు ఆచరించారు.

ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనా రోగ్య సమస్యలకు యోగానే సమర్థవంతమైన పరిష్కార మన్నారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాభ్యా సానికి కేటాయిస్తే శారీరక దృఢత్వం తో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని చెప్పారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ యోగాను ప్రపం చవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేసిన ఘన త సాధించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా యోగా సాధనకు విశేష ప్రాధాన్యత ఇస్తూ ప్రజల్లో అవగాహన కల్పి స్తున్నారని తెలిపారు. ఏడు పదులు దాటిన వయస్సులోనూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం ఉత్సాహంగా పనిచేయడానికి యోగా సాధనే ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఇటీవల రాళ్లనంతపురం గ్రామ పాఠశాల సందర్శ నలో విద్యార్థులు యోగా మ్యాట్లు కావాలని కోరడం ఆనం దాన్ని కలిగించిందని, చిన్న వయస్సులోనే యోగా పట్ల ఆసక్తి పెరగడం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి శుభపరి ణామమన్నారు. కళ్యాణ దుర్గ ం పట్టణ ప్రజలకు యోగా సాధనకు అను వైన వేదికగా నగరవనంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయించే అంశంపై జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యో గా గురు వులను ఎమ్మెల్యే సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీఓ వసంత్ బాబు, కంబదూరు తహసీల్దార్ బాలకిషన్, మున్సి పల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, పోలీసు అధికారులు, యోగా గురువులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యోగా ఉపాసకులు పాల్గొన్నారు.

# ఆర్థిక కష్టాల్లో ఆదుకుంటున్న ముఖ్యమంత్రి సహాయ నిధి

## 20 మందికి రూ.6.50 లక్షల ఆర్థిక సాయం : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం జూన్ 21 ప్రభాతవార్త

ఆర్థిక కష్టాల్లోఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో తోడ్పాటు అవుతుందని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివా సులు పేర్కొన్నారు ఆదివారం రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృ హంలో నియోజకవర్గంలోని 20 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహా య నిధి ద్వారా రూ.6.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారుఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు... గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అనేక మంది పేద ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు స్వంతంగా వైద్య ఖర్చులు భరించే స్థోమత లేక ఇబ్బందులు పడుతుంటారన్నారు. అటువంటి పరిస్థి తుల్లో బంధువులు, మిత్రుల వద్ద అప్పులు చేసి చికిత్స చేయించుకో వాల్సి వస్తోందని పేర్కొన్నారు. అలాంటి నిరుపేద కుటుంబాలకు కొంతైనా ఉపశ మనం కలిగించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని చెప్పారు. పేదలను ఆదుకోవాలనే గొప్ప సంకల్ప ంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధి ద్వారా భారీ మొత్తంలో ఆర్థిక సహకారం అందిస్తున్నారన్నారు. రాయదుర్గం నియోజ కవర్గంలో గత రెండేళ్ల కాలంలో ఇప్పటివరకు 407 మందికి రూ.2 కోట్ల 64 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడించారు. ఇంత పెద్ద మొత్తంలో సహా యం అందుతున్నప్పుడు లబ్ధిదా రుల ముఖాల్లో కనిపించే ఆనం దం, సంతృప్తి తమకు మరింత సేవా స్ఫూర్తిని కలిగి స్తుందనా న్నరు.ప్రజలకు అవసర మైన సమయంలో ప్రభు త్వం అండగా నిలవడం ఎంతో గొప్ప



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

విషయమన్నారు. కష్ట సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుం దన్న ధీమా వారిలో కల్పించడం జరుగుతోంద న్నారు. ఇటువంటి సంక్షేమ కార్యక్ర మాలను మరింత సమర్థంగా ప్రజలకు చేరవేయ డానికి కృషి చేస్తా మని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మం డల పార్టీ అధ్యక్షులు వన్నారెడ్డి, కురుబ మల్లెన్న, మాజీ జెడ్పిటిసి శ్రీ రాములు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రఘు, నేత్రపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్లూరులో 100 కెవిఏ డీటీఆర్ మిస్టరీ..

## - రికార్డుల్లో అమర్చినట్లు నమోదు - క్షేత్రస్థాయిలో కనిపించని ట్రాన్స్‌ఫార్మర్..!

పుట్లూరు, జూన్ 21 ప్రభాతవార్త

పుట్లూరు మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో గత రెండేళ్లుగా కొనసాగు తున్న లోవోల్టేజ్ సమస్యకు ఇప్పటికీ పరిష్కారం లభించక పోవడంతో స్థానిక వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ రికార్డుల ప్రకారం వడ్డెర కాలనీలో లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి 100 కెవిఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డీటీఆర్)ను 2025 మే 3వతేదీన స్టోర్ నుంచి డ్రా చేసినట్లు నమోదు ఉంది. అంతేకాకుండా 12-2025లో సంబంధిత డీటీఆర్‌ను ఏర్పాటు చేసి నట్లు కూడా అధికారిక రికార్డుల్లో నమోదై ఉన్నట్లు సమాచారం. అయితే ఇటీవల వినియోగదారులు సమస్యపై అధికారులను ప్రశ్నించడంతో, క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు ఆ ప్రాంతంలో 100 కెవిఏ డీటీఆర్ అసలు ఏర్పాటు కాలేదనే విషయం వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో రికార్డుల్లో అమర్చినట్లు చూపించిన ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కడ ఉందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ఈ విషయంపై సంబంధిత అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టివేస్తూ కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. రికార్డుల్లో ఉన్న 100 కెవిఏ డీటీఆర్ క్షేత్రస్థాయిలో లేకపోతే అది ఎక్కడికి వెళ్లింది ? ఎవరికి అప్పగించారు ? ఎక్కడ అమర్చారు ? అనే ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అంతేకా కుండా పుట్లూరు మండలంలోని పలు గ్రామాల్లో 25 కెవిఏ డీటీఆర్‌లు కూడా సరైన అంచనాలు మంజూరు కాకుండానే ఏర్పాటు చేసినట్లు ఆరోపణ లు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో సంబంధిత విద్యుత్ సర్వీసులు లేకుండానే డీటీఆర్‌లు అమర్చినట్లు రికార్డులు ఉన్నాయని స్థానికులు చెబుతు న్నారు. మరోవైపు నిబంధనల ప్రకారం డీటీఆర్‌ల కోసం లేదా విద్యుత్ సదుపాయాల కోసం డిపాజిట్లు చెల్లించిన వినియోగదారులు మాత్రం నెలల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని, కానీ కొన్ని చోట్ల నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పుట్లూరు మండలంలో గత కొన్నేళ్లుగా స్టోర్ల నుంచి డ్రా చేసిన డీటీఆర్‌లపై సమగ్ర విచారణ చేపట్టి, రికార్డులు మరియు వాస్తవ పరిస్థితుల మధ్య ఉన్న వ్యత్యాసాలను వెలికితీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలపై కూడా ఉన్నతా ధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. రికార్డుల్లో అమర్చినట్లు ఉన్న డీటీఆర్‌లు క్షేత్రస్థాయిలో కనిపించకపోతే బాధ్యత ఎవరిది ? ప్రజల డబ్బుతో కొనుగోలు చేసిన విద్యుత్ పరికరాల వినియోగంపై పారదర్శకత ఉండాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఈ విషయంపై పలువురు విద్యుత్ సిబ్బంది చెవులు కొరుక్కుంటున్నట్లు సమాచారం.

**ఏడిఇ వివరణ :** ఈ విషయమై ఏడిఇ వసంతయ్యను వివరణ కోరగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ డ్రా చేసిన విషయం వాస్తవమేనని కానీ అది ఎవరు డ్రా చేశారో విచారణ చేస్తున్నామని తెలిపారు.

# నరసింహాస్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతాం

## - రహదారి నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జూన్ 21 ప్రభాతవార్త

ప్రభుత్వ ప్రదిసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహాస్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కాటమరాయుడుగా కొండల లక్ష్మినరసింహుడుగా వెలసిన స్తోత్రాద్రి ఇన్ ప్రదక్షిణ రోడ్డు మార్గానికి ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీవారి జన్మనక్షత్రం అయిన స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రతి నెలా వేలాది మంది భక్తులు స్తోత్రాద్రి గిరి ప్రదక్షిణలో పాల్గొంటారని, భక్తులకు సౌకర్య వంతంగా ఉండే విధంగా రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. లక్ష్మినరసింహాస్వామి ఆలయానికి దర్శనానికి వచ్చే భక్తులు సంఖ్య ప్రతి యే టా పెరుగుతోందని, కదిరి ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయా లన్న లక్ష్యంతో ఎముం దుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కళావతి, తహశీ ల్దారు రెడ్డి శేఖర్, ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మె ల్యే ఎం ఎస్.పార్థ సారధి, ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, భక్తులు లక్ష్మన్‌కుటాల, మిట్టా వంశీకృష్ణ, వివిధ శాఖల అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్న ఎమ్మెల్యే కందికుంట, కూటమి నాయకులు



యంత్రాలతో భూమి పూజ కార్యక్ర మాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

# ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయండి

## - ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

రాప్తాడు, జూన్ 21 ప్రభాతవార్త

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అనంతపురంలోని తన నివాసంలో ఆమె యోగా సనాల సాధన చేశారు. సూర్యోదయాన ఆసనాలు వేస్తూ.. ప్రశాంత వాతా వరణంలో గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. మనిషి ప్రతి రోజు హుషారుగా, ఆరోగ్యంగా ఉండాలంటే.. యోగాను తప్పనిసరి అలవాటుగా చేసుకోవాలన్నారు. రోజుకో గంట యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి చేస్తే.. ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరమే ఉండద న్నారు. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన దేశానికి వారసత్వ సంపదగా వచ్చిన యోగాను ప్రోత్సహిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు కూడా దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా చూస్తున్నా రన్నా రు. ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవు తుం దని.. ఇందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే సునీత పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం వివిధ సమస్య లపై వచ్చిన ప్రజలను ఎమ్మెల్యే సునీత కలిశారు. ప్రతి ఒక్కరితో మాట్లాడి సమస్యలకు పరిష్కారం చూపారు.



యోగా సనాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# తెలుగు ప్రజల ఆరోగ్యంమే చంద్రబాబు లక్ష్యం - ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం జూన్ 21 ప్రభాతవార్త

తెలుగు ప్రజల ఆరోగ్యం ఆనందం ఐశ్వర్యమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం అని ఆ దిశగానే అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్రాన్నే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దడమే చంద్రబాబు ఆశయమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినో త్సవం సందర్భంగా రాయదుర్గంలోని మున్సిపల్ ఆఫీసు ఎదుట ఆదివారం నిర్వహించిన యోగాసనాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సంకల్పానికి ప్రజలు అన్ని విధాలుగా మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రతి వ్యక్తి తన రోజువారీ జీవితంలో యోగాను ఒక అంతర్భాగంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్య వంతులైన వ్యక్తులు, కుటుంబాలు, సమాజ నిర్మాణానికి యోగా ఎంతో ఉపయోగపడు తుందని పేర్కొన్నారు.

సంపూర్ణమైన, సమతు ల్యమైన జీవన విధానం మంచి దీర్ఘాయుష్షునకు దోహదపడుతుం దన్నారు. ఆరోగ్య పరిరక్ష ణ కోసం ప్రజలు ఏడాది పొడవునా యోగాను నిరంతరంగా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయిం చడం సంతోషకరమైన పరిణామమన్నారు. రాష్ట్రంలో ప్రతిఒక్కరి ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కోసం చంద్రబాబు తపన పడుతు న్నారన్నారు. ఆధునిక జీవనశైలిలో వచ్చిన మార్పుల కారణంగా పెరుగుతున్న అనారోగ్య సమస్యలను అధిగ మించేం దుకు యోగా సమర్థ వంతమైన మార్గంగా నిలుస్తోం దని తెలిపారు. "సంపద అంటే..! కేవలం ఆస్తులు, అంతస్తులు కాదని, ఆరోగ్యమే తొలి సంపదని" పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం,



యోగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సంక్షేమం, సంతృప్తినే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేసో ్తందన్నారు. రాయ దుర్గం నియోజ కవర్గం లోని ప్రతి సచివా లయ పరిధిలో యోగా ఆసనాల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి యో గా పట్ల అవగాహన పెంచాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవన విధా నంలో యోగాను అలవాటు చేసుకుని ఆరోగ్య కరమైన జీవితం వైపు అడుగులు వేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ కౌన్సిలర్లు బండి భారతి, కురుబ ప్రశాంతి, బిజేపి వసుంధర దేవి, తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహా మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి - జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ జూన్ 21 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యా దులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవ డానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాల న్నారు. ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో తమ వివరా లతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబం ధించిన స్లిప్పును తీసుకురా వాలని సూచించారు. సోమ వారం ఉద యం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి. ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.



జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

# రైలు కిందపడి ప్రేమికులు ఆత్మహత్య

అనంతపురం క్రైమ్ జూన్ 21, ప్రభాతవార్త

యువతి యువకుడు రైలు కింద పడి దుర్మరణం చెందారు. ఈ ఘటన అనంతపురం జిల్లాలోని రాప్తాడు మండలం, గంగులకుంట వద్ద ఆదివారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతులు బ్రహ్మసముద్రం మండలంలోని కేకే అగ్రహారానికి చెందిన మేఘన(16), ఆకుతోటపల్లికి చెందిన యతేంద్ర (25)గా గుర్తిం చారు. అయితే వీరిద్దరూ ఒకరికొకరు ప్రేమించుకున్నట్లు సమాచారం. ఆదివారం ఉదయం కింద పడి బలవన్మ రణానికి పాల్పడ్డారు. వీరిద్దరి మృతదేహాలు నుజ్జు నుజ్జు కాగా గుర్తు పట్టడానికి వీలు లేకుండా చెల్లాచెదు రుగా పడి ఉన్నాయి. వీరి వద్ద ఉన్న ఆధారాల మేరకు ఇది పోలీసులు గుర్తుపట్టారు. కాగా యతీంద్రకు గత మూడు మాసాల కిందట మరో యువతీతో వివాహం జరిగినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. అయితే ఈ దారుణానికి ఎందుకు ఒడిగట్టారన్నది తెలియాల్సి ఉంది. అయితే యతీంద్ర లారీ డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగించేవారు. ఇతనిపై గంజాయి విక్రయంతో పాటు పలు దొంగతనాల కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఘటనాస్థలానికి చేరుకొని ధర్మవరం రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మృతదేహాలను పరిశీలిస్తున్న రైల్వే పోలీసులు

అయితే ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

# జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత నడుమ నీట్ రీఎగ్జామ్

## పరీక్షా కేంద్రాల వద్ద భద్రత, బందోబస్తులను సమీక్షించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం క్రైమ్ జూన్ 21 ప్రభాతవార్త

నీట్ పరీక్షల నేపథ్యంలో పరీక్షలు ప్రశాంతంగా మరియు పారదర్శకంగా జరిగేలా చూసేందుకు జిల్లా ఎస్పీ జగదీష్ స్వయంగా రంగంలోకి దిగారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమీక్షించారు. జిల్లాలోని పలు ప్రధాన పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

స్థానిక ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కే.ఎస్. ఎన్ కళాశాల, జేఎన్‌టీయూ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్సిటీ (కేంద్ర విశ్వవిద్యాల యం) కేంద్రాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. పరిసరాల్లో గుంపులుగా గుమికూడకుండా గట్టి నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయడానికి అధునాతన డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. ప్రతి కదలికను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని సాంకేతిక విభాగాన్ని ఎస్పీ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో నిరంతరం గస్తీ తిరిగే పోలీస్ పెట్రోలింగ్ బృందాల పనితీరుపై ఎస్పీప్రత్యేక సూచనలు చేశారు. ఏ చిన్న సమస్య తలెత్తినా తక్షణమే స్పందించేలా బృందాలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు. పరీక్షల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని అన్ని జిరాక్స్ సెంటర్లను పరీక్ష ముగిసే వరకు తప్పనిసరిగా మూసివేయించాలని అధికారులను ఆదేశించారు.



యోగా చేస్తున్న ఎస్పి జగదీష్ తదితరులు

# ఎస్ఐఆర్ కింద 13,96,559 ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ జూన్ 21 ప్రభాతవార్త

ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 13,96,559 ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి బిఎల్ఓల ద్వారా ఇంటింటి సందర్శనలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 2,226 మంది బిఎల్ఓలు ఉండగా, అందులో అందరు బిఎల్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

జిల్లాలో మొత్తం 20,38,523 ఓటర్లు ఉన్నారని, అందులో శనివారం ఉదయం 8 గంటల వరకు 13,34,003 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందని, ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు 13,96,559 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందన్నారు. ఈరోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 62,556 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 68.51 శాతం ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందని తెలిపారు. అందులో ఈరోజు ఉదయం 8 గంటల వరకు 22,622 ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకోగా, సాయంత్రం 6 గంటల వరకు 27,210 ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకోగా, ఈరోజు మొత్తం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 4,588 ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకుని (1.33 శాతం) అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు.

# మడకశిరలో రాష్ట్ర సమాచార కమిషనర్ రవి యాదవ్‌కు మర్యాదపూర్వక భేటీ

మడకశిర జూన్ 21 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ రవి యాదవ్ వ్యక్తిగత కార్యక్ర మంలో భాగంగా ఆయన మడకశిరకు విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ డి. శ్రీనివాస మూర్తి, ఆంధ్రప్రదేశ్ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ భోజరాజు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ంలో పారదర్శక పాలన, సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అ మ లు, ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం పెంపు, ప్రజలకు ప్రభుత్వ సేవల ను మరింత చేరువ చేయడం, స్థానిక అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజాస్వామ్యంలో సమాచార హక్కు అత్యంత కీలకమైన సాధన మని, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల విశ్వాసాన్ని పెంపొంది ంచడంలో పారదర్శ కత ము ఖ్య పాత్ర పోషిస్తుందని రాష్ట్ర సమాచార కమిషనర్ రవి యాదవ్ తెలిపారు. డాక్టర్ డి. శ్రీనివాసమూర్తి మడకశిర ప్రాంత అభివృద్ధి, ప్రజలకు సమా చార ప్రాముఖ్యత ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు సంబంధించిన పలు అంశాలను కమిషనర్ దృష్టికి తీసు కెళ్లారు.



రాష్ట్ర సమాచార కమీషనర్ ను కలసిన దృశ్యం